వసతి గృహాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జులై 22, ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఆరా తీయగా 140 మంది సామర్థ్యానికి గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్‌ను సమాధానమిచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా హాస్టల్‌లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్‌ను ఆదేశించారు.మరుగుదొడ్లు,హాస్టల్ గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో ఉండటాన్నిగమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్‌కు నాలాను శుభ్రం చేయించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సమస్య కూడా లేకుండా చూడాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత,తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా గిరిజన సంక్షేమఅధికారి మధు,మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

క్రీడలు శారీరక,మానసిక వికాసానికి తోడ్పడతాయి

● జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్

బిజినేపల్లి, జులై 22 ప్రభాతవార్త: చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ,ఇవి కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, వారి మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయి అనిజిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్అన్నారు. వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ విద్యాలయ సమితి 35వ హైదరాబాద్ ప్రాంతీయ స్థాయి ఖోఖో సమ్మేళనం లో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రీడాజ్యోతిని వెలిగించి, వివిధ క్లస్టర్ల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ఎన్‌సిసి క్యాడెట్లు ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, గెలుపు కోసం మరింత కష్టపడే తత్వాన్ని, క్రమశిక్షణను క్రీడలు నేర్పుతాయి అని చెప్పారు. ఆటల ద్వారా సహచరులతో ఎలా కలిసి పనిచేయాలి, తోటివారిని ఎలా ప్రోత్సహించాలో నేర్చుకుంటారని, నాయకత్వ లక్షణాలు అలవడతాయి అన్నారు. క్రీడలు విద్యార్థులలో చురుకుదనాన్ని పెంచుతాయని ఇది తరగతి గదిలో చదువుపై ఎక్కువ దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది అన్నారు.ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ దేశ ప్రగతిలో నవోదయ విద్యాలయాల పాత్రను, వట్టెం నవోదయ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడమే నవోదయ విద్యాలయ సమితి ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సమ్మేళనంలో కేరళ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి -మిగతా4లో..

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాజీ పడొద్దు

● అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట, జులై 22 ప్రభాతవార్త : విద్యార్థులకు అందించే భోజన విష యంలో రాజీపడొద్దని ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పట్టణంలో బాలుర ఎస్టీ ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనం విద్యార్థులతో ఎమ్మెల్యే కలిసి భోజ నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో నెలకొన్న వసతులు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.తాగునీటి వసతిడార్మెంటరీ పాఠశాల చుట్టూ కాంపౌండ్ ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులుకు సరిపడ డార్మెంటరీ కాంపౌండ్ వాల్ త్వరలోనే ఏర్పాటు చేస్తారని తెలిపారు.అక్కడ ఉన్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ భోజనం విషయంలో చదువు విషయంలో రాజీ పడొద్దని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత,వంటశాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాల నిర్వహణలోఎలాంటి నిరక్ష్యం ఉండకూడదని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తలరాతలను మార్చేది విద్యనే

● దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త: విద్య ఒక్కటే భవిష్యత్తును తలరాతని మారుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డేమాన్ ప్రభుత్వ పాఠశాలకు నెల్లికొండి గ్రామం నుండి కాలినడకన వచ్చే విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సైకిళ్లు, బ్రై, బెల్ట్, షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చేవిద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.విద్యార్థులు మంచిగా చదువుకుని తమ తల్లి దండ్రులతో పాటు తమగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మాఇబ్బందిని దృష్టిలో ఉంచుకొనిఎమ్మెల్యే సార్ మాకు సైకిల్ అందజేయడంఎంతో సంతోషాన్ని ఇచ్చిందనివిద్యార్థులుతెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్‌రెడ్డి,మండల అధ్యక్షుడు వెంకటేశ్,సర్పంచులు ఈశ్వర్‌సింగ్,స్వప్నశివకుమార్, కురుమన్న, దామో దర్ యాదవ్, రంజిత్, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

అభినందనల వెల్లువ

◆ వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు

◆ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి మంత్రి హోదా కల్పించడం పై సర్వత్రా హర్షం

◆ మరింత బాధ్యత పెరిగింది : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

యెన్నం కు నోట్ బుక్స్ అందజేస్తున్న విజేత వెంకట్ రెడ్డి

మహబూబ్‌నగర్‌బ్యూరో, జులై 22, ప్రభాతవార్త: ప్రభుత్వ విప్ పదవి పార్టీకి, ప్రజలకు మధ్య కీలకమైన వారధిగా పనిచేసే బాధ్యతగా భావిస్తున్నానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు మంత్రి హోదా కల్పించిన సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ విప్ పదవి ద్వారా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం అత్యంత ముఖ్యమైన కర్తవ్యమని తెలిపారు. ప్రజలతో పార్టీకి మధ్య బలమైన అనుసంధానంగా ఈ బాధ్యతను నిర్వర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తనకు మంత్రి హోదా కల్పించినప్పటికీ, విప్ పదవి పూర్తి స్థాయిక్యాబినెట్ మంత్రి హోదాతో భిన్నమైనదని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రులు ప్రభుత్వ విధానాల నిర్ణయాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటారని, విప్ మరియు సహాయ మంత్రులు ఆ సమావేశాల్లో పాల్గొనకపోయినా, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజా సేవలో సమాన బాధ్యత వహిస్తారని వివరించారు. విప్‌గా తనపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని పేర్కొంటూ, పార్టీని బలోపేతం చేయడం, ప్రజల్లో పార్టీకి మద్దతు పెంపొందించడం, ఎమ్మెల్యేలందరిని సమన్వయం చేయడం,ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచి, మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తనకు అత్యంత ప్రాధాన్యతనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ గౌరవాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి, అలాగే సోనియా గాంధీకి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. -4లో..

యెన్నం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

భూత్పూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

● ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

● తాటికొండలో 100వ ఆయిల్ ఫామ్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి

భూత్పూర్ రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటలను వేయాలని సూచనలిస్తున్న కలెక్టర్

భూత్పూర్,జూలై 22,ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టర్ ఖుష్బూ గుప్తా ఐఏఎస్ బుధవారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో విస్తృత పర్యటన జరిపారు.కలెక్టర్ తొలుత పట్టణ కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించి ఆసుపత్రిలో రోగులతో కాసేపు ముచ్చటించారు.ఆసుపత్రిలో రోజావారి ఔట్ పేషంట్స్ వివరాలు,మందుల గురించి పీహెచ్‌సీ ఎంఓ మొహ్మద్ అబ్దుల్ రబ్ అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ అనంతరం పక్కనే ఉన్న యునాని వైద్యశాలను సందర్శించి యునాని వైద్యులు డాక్టర్ మొహ్మద్ జహిరొద్దిన్‌ను యునాని వైద్యశాల రోజు వచ్చే పేషంట్ల వివరాలను అడిగి తెల్సుకున్నారు. రికారుడలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే దీర్ఘకాలిక రోగులను యునాని పంపాలని పీహెచ్‌సీ ఎంఓను కలెక్టర్ ఆదేశించారు.భూత్పూర్ తహసిల్ కార్యాలయంలో భూభారతి,ధరణి రికార్డుల తనిఖీ చేశారు. భూభారతి,మీ సేవ పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తక్షణం పరిష్కరించాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా తహసిల్దార్ కిషన్‌నాయక్‌ను ఆదేశించారు.భూత్పూర్ మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్ఐఆర్) పురోగతిని కలెక్టర్ తహసిల్దార్‌ను అడిగి తెల్సుకున్నారు.బీఎల్ఓలు క్షేత్రస్థాయిలోపర్యటించి ఎన్యుమరేషన్‌ఫారాలను స్వీకరించాలని సూచించారు.వారం రోజుల్లోగా ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ పూర్తి చేసి వాటి డిజిటలైజేషన్‌ను వందశాతం పూర్తిచేయాలని ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందుబాటులో ఉంచాలి : వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నెలకొన్న దృష్ట్యా వర్షాభావ పరిస్థితులు కన్పిస్తున్నందున వ్యవసాయాధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయాధికారులను ఆదేశించారు. బుధవారం భూత్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులతో ముభాముఖి అయ్యారు. యూనియా,డీఏపీపై వ్యవసాయాధికారులకు కోరమండల్ కంపెనీ నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితుల్ని -మిగతా4లో..

కాంగ్రెస్ 'నిరసన'

లోపల పేజీలో..

◆ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు

◆ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

◆ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : కాంగ్రెస్ నాయకులు

◆ రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసన

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాణ్యత ప్రమాణాలు పెంచాలి

▸▸ సమన్వయంతో పని చేయాలి ▸▸ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

▸▸ విద్యాశాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 22 ప్రభాతవార్త : విద్యా నాణ్యత పెంపునకు సమన్వయంతో పనిచేయాలి అని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ పనితీరుపై ఆయన బుధవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ పనితీరును, వివిధ విద్యా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. పాఠశాలల విద్యా పనితీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర శిక్ష కార్యక్రమాల అమలు, ప్రభుత్వ నిధుల వినియోగం, పాఠశాలల పారిశుద్ధ్యం, ప్రాథమిక వసతులు, కొనసాగుతున్న విద్యా కార్యక్రమాల పురోగతిపై అధికారులతో చర్చించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపట్టాలని, తరగతి గది బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తమ పరిధిలోని పాఠశాలల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని,అన్ని విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా విద్యాధికారి విజయ కుమారి మాట్లాడుతూ విద్యా నాణ్యత పెంపునకు అన్ని -మిగతా4లో..

నకిలీ డీఏపీ ఎరువుల ముఠా గుట్టురట్టు

● వందలాది బస్తాలు స్వాధీనం.. పలువురు అరెస్ట్, పరారీలో ఇద్దరు

● డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ వెల్లడి

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బుర్రి శ్రీనివాస్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 22 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని డీఎస్పీకార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ నకిలీ డీఏపీ ఎరువుల కేసు వివరాలను వెల్లడించారు. జూలై 17న వ్యవసాయ అధికారి ఆకుముల్ల ఎలియాజర్ కమల్‌కుమార్, బిజినపల్లి ఎస్ఐ షంషుద్దీన్ బృందం మహదేవన్‌పేట గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఆరుగురు రైతుల వద్ద నుంచి మొత్తం 110 నకిలీ డీఏపీ ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతర విచారణలో మహదేవన్‌పేట, అమ్మపల్లి, వెలుగొండ, అల్లిపూర్ తదితర గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు కమిషన్ ప్రాతిపదికన నకిలీ ఎరువులను రైతులకు విక్రయించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు జగదీష్ (ఏ1)తో పాటు నాగోల్ సంతోష్‌రెడ్డి (ఏ9) ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఎద్దుల నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,నరేష్, ఉదయ్ కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి,మలిశెట్టి ప్రకాష్ తదితరులను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.వివిధ ప్రాంతాలకు వేల సంఖ్యలో నకిలీ డీఏపీ బస్తాలనుసరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని -మిగతా4లో..

గుప్తనిధుల కోసం తవ్వకాలు

మామిళ్ళపల్లిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన అనవాలు

ఉప్పునుంతల, జులై 22 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ సమీపంలో గుప్త నిధుల తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి . గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆలయానికి సమీపంలో ఉన్న ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ఆలస్యంగా గుర్తించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ విషయంపై విచారణ జరిపి జిపిఓ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఉప తహసీల్దార్ రమేష్ తెలిపారు.

ముస్లిం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

కుట్టు మిషన్‌లను అందజేస్తున్న రాష్ట్ర మైనార్టీ ఛైర్మన్, ఎమ్మెల్యే

గద్వాల జూలై22, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ సంక్షేమానికి పెద్ద పీట వేసిందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల నియోజకవర్గం లోని ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 135 మంది మైనార్టీ మహిళా లబ్ధిదారులకు ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కుట్టు మిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పాలనలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నిరుపేదలైన ముస్లిం సోదరీమణుల కోసం కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. మైనార్టీ సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి మైనార్టీ గురుకుల పాఠశాలలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, డిగ్రీ వరకు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కోరినట్లే గద్వాల ప్రాంతానికి త్వరలోనే వారం 15 రోజులు మరో 200 కుట్టు మిషన్లను ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని, అదేవిధంగా మరొక నెల రోజుల్లో మరి కొంతమందికి కుట్టు మిషన్లు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేయడం వేశారని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శ్రీ శక్తి పథకంలో భాగంలో నియోజకవర్గంలో నిరుపేదలైన మైనార్టీ సోదరీమణులకు మహిళలకు కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీ కుటుంబాలు ఉమ్మడిగా ఉంటాయని, వారికి జీవన ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ప్రభుత్వం అందించడం జరుగుతుందని, ఈ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఇంటిదగ్గర ఉపాధిని పొందే విధంగా కృషి చేయాలనన్నారు. ఆర్థికంగా మైనార్టీ మహిళలు కూడా ఎదగాలని తెలిపారు. మా ప్రాంతంలో మైనార్టీలు చాలామంది ఉన్నారని, 135 మిషన్ లు మాత్రమే వచ్చాయని, ఇంకా 300 పైగా చైర్మన్ మంజూరు చేయించి మైనార్టీలకు మహిళలకు సహకరించాలని కోరారు. మైనార్టీ సంక్షేమానికి, అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను అర్హులందరికీ కేటాయించాలి

ధన్వాడ, జులై 22 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ (బీజేపీ), భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ధన్వాడ మండల శాఖల ఆధ్వర్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజంగా అర్హులైన పేదలకు ఇళ్ల పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయడంలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు లోనుకాకుండా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజు, సీనియర్ నాయకులు పంది రామచంద్రయ్య, ఉదయభాను, కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్, ఓబీసీ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షుడు మాకం సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకు ఉమేష్ కుమార్, శ్రీనివాసులు గౌడ్, సర్పంచ్ కొండయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, చక్రి, చరణ్ దాస్, వెంకటేష్, జగదీష్, రామకృష్ణ, కృష్ణ, శ్రీకాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఆగస్టు 1న తపస్ మహాధర్నా

నారాయణపేట, జులై 22 ప్రభాతవార్త : ఉపాధ్యాయులు, విద్యారంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో ఆగస్టు1న మహాధర్నా నిర్వహించనున్నట్లు తపస్‌జిల్లా అధ్యక్షుడు నరసింహ తెలిపారు.జాజాపూర్ ఉన్నత పాఠశాల శిక్షణ కేంద్రంలో మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడంతో దశలవారీ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలని పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటీఎస్ అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 1న జరిగే మహాధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు నగేష్, ధన్వాడ మండల అధ్యక్షుడు సురేష్ బాబు, మక్తల్ మండల అధ్యక్షుడు నర్సింలు, దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్, తపస్ జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

గ్రామ మహిళా సమైక్య భవనానికి భూమి పూజ

ఉప్పునుంతల, జులై 22 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో బుధవారం గ్రామ మహిళా సమైక్య భవనం, అంగన్ వాడీ కేంద్రాన్ని కి గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. విబిజి రామ్‌జి ఉపాధి హామీ పథకం కింద గ్రామ మహిళా సమాఖ్య భావానికి రూ.10లక్షలు, అంగన్ వాడీ భవనానికి రూ.12 లక్షల తో చేపట్టబోయే నిర్మాణ పనులకు సర్పంచ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో సి సి రోడ్డు నిర్మాణం,రెండో ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్, ఉప సర్పంచ్ సైదులు, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్, ఐకెపి సిసి పద్మ, పార్టీ సీనియర్ నాయకులు బాల్ రావు, వార్డు సభ్యులు, అంగన్ వాడి కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.

మామిళ్ళపల్లిలో గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

నల్లవల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు యాదవ్

కోయిలకొండ జులై 22, ప్రభాతవార్త : కోయిలకొండ మండలం నల్లవల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ముందున్న లక్ష్యం అని గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు యాదవ్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సుజాత ఆం జనేయులు యాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తాన న్నారు. ఇంకుడు గుంతలు, ఊట కుంటలు,తడిచెత్త పొడిచెత్త,శానిటేషన్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తు తం వర్షాకాలం సీజన్‌కావడంతో గ్రామపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈసందర్భంగా సర్పంచ్ సూచించారు.అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్నా గ్రామ సర్పంచ్ సుజాత

ఆరుతడి పంటల సాగుతో నష్టాలను నివారించండి

పెద్దమందడి, జులై 22 ప్రభాతవార్త : పెద్దమందడి మండలంలోని దుడుగుట్ట పల్లి గ్రామంలో బుధవారం రైతులకు ఏయూ కృష్ణయ్య అవగాహన సమావేశం నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో ఏవో కృష్ణయ్య పాల్గొని రైతులకు పంటల ఎంపికపై పలుచన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రెండు నెలల పాటు వర్షపాతం ఆశించిన స్థాయిలో ఉండే అవకాశం లేదని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే జొన్న, కందులు, ఆముదం, మినుములు, పెసర్లు ఉలువలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం వల్ల నష్టాలను తగ్గించుకోవచ్చని చెప్పారు, వాతావరణ పరిస్థితులకనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. వాతావరణ మార్పులను దృష్టి ఉంచుకొని వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ శాస్త్రీయ విధానంలో సాగు చేపట్టాలని రైతులు జి.కృష్ణయ్య సూచించారు. సమావేశంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంటల సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఈఓ కృష్ణయ్య

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్

నాగర్‌కర్నూల్, జులై 22 ప్రభాతవార్త : ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని దోపిడీ చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 ఉచితంగా సీట్లు ఇవ్వాలని భౌతిక పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫామ్ పేరుతో తీవ్ర దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని అనేక పాఠశాలలు కూలిపోయే పరిస్థితులలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చంద్రశేఖర్, మల్లేష్, పరుశరాములు, వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అనధికార పార్కింగ్‌లను వెంటనే తొలగించాలి

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రహదారి భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జులై 22, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ సుప్రీంకోర్టు జారీ చేసిన రహదారి భద్రతా మార్గదర్శకాల అమలుపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, జాతీయ రహదారి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌కు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, తిరిగి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెద్దమందడి మండలం వెల్టూర్ నుంచి పెబ్బేరు మండలం రంగాపూర్ వరకు జాతీయ రహదారి పరిధిలో ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై దాబాలు, వ్యాపార సంస్థల వద్ద అనధికార పార్కింగ్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పార్కింగ్ స్థలాలను గుర్తించి సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పార్కింగ్ బేలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులకు ఇరువైపులా 20 మీటర్ల పరిధిలో ఎలాంటి ఆక్రమణలు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారుల వెంట ఉన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా లేదా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు నిరంతర నిఘా, పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాల వద్ద కూడా రహదారి భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెల్టూరు, కనిమెట్ట, తోమలపల్లి ప్రాంతాల్లో అండర్‌పాస్ పనులు మంజూరై, రెండు చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని మరో చోట కూడా వేగవంతం చేయాలన్నారు. కనిమెట్ట వద్ద రహదారి చిన్నగా ఉండడంతో ప్రమాదకరంగా మారిందని, రహదారి సమస్యను త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. ముమ్మళ్లపల్లి సర్వీస్ రోడ్డు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని, మోజెర్ల క్రాస్ రోడ్, పాలెం క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మించే అవకాశాలను, లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని హై వే అధికారులకు సూచించారు. కొత్తకోట మదర్ థెరిసా జంక్షన్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోట సమీపంలోని నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (ఫుడ్ పిరమిడ్ ప్రాంగణం) పార్కింగ్ సౌకర్యాన్ని హైవేపై ప్రయాణించే ప్రజలందరూ వినియోగించుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల పిడి బన్సల్, ఆర్‌అండ్‌బి ఈఈ పరిమళ, డిటిఓ సురేష్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు

ఎన్యూమరేషన్ సెంటర్‌లో జోరుగా సాగుతున్న డిజిటలైజేషన్

ఉప్పునుంతల, జులై 22 ప్రభాతవార్త : ఎన్యూమరేషన్ సెంటర్ లో డిజిటలైజేషన్ ప్రక్రియ బుధవారం జోరుగా సాగింది.మండల కేంద్రమైన ఉప్పునుంతల, వెల్టూర్, దాసర్లపల్లి గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని బిఎల్ఓలు నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ ప్రక్రియకు మద్దతుగా ఓటర్ల సవరణ కార్యక్రమానికి సహకరించారు."బిఎల్ఓ లకు అన్ని పార్టీలు సహకరించాలిఖి"అనే శీర్షిక వార్త దినపత్రిక తో రావడంతో మండలం లోని గ్రామ సర్పంచులు, నాయకులు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.మండలంలో ఎన్యూమరేషన్ సెంటర్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,బిల్ ఓ లకు సహకారం అందించాలని మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, కొత్త రవీందర్ రావు లు పార్టీ లోని బిఎల్ఎలకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి నియోజకవర్గం లో గుర్తింపు తేవాలని ఆయా గ్రామాల సర్పంచులు బిఎల్ఎలకు సూచించినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎ ప్రతి గ్రామంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ సెంటర్‌లో జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ లో భాగస్వాములు కావాలని డిసిసిబి డైరెక్టర్, మాజీ సింగిల్ విండో చైర్మెన్, మర్రి పల్లి సర్పంచు సత్తు భూపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావులు పేర్కొన్నారు. వెల్టూరు గ్రామంలో ఎన్యూమరేషన్ సెంటర్‌లో వేగవంతంగా పూర్తి చేసే విధంగా గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసే విధంగా తాము పూర్తి సహకారం అందిస్తామని బిఎల్ఓ లకు హామీ ఇచ్చారు.ఆయాగ్రామాలలో నిర్వహించిన ఓటర్ సవరణ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉప్పునుంతల, వెల్టూర్ గ్రామ సర్పంచులు చింత గాళ్ళ శ్రీనివాసులు,చింతోజు వెంకటేష్,దాసర్లపల్లి ఉపసర్పంచ్ శంకర్,జిపిఓ రమేష్, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ ఐ ఆర్ సర్వే సూపర్వైజర్ ఆదిత్య,బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

వెల్టూర్ ఎన్యూమరేషన్ సెంటర్ లో జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ పాల్గొన్న సర్పంచ్ చింతోజు వెంకటేష్

మిల్లర్లు సిఎంఆర్ వడ్ల బకాయిలు చెల్లించాలి : అదనపు కలెక్టర్

గద్వాల జూలై 22,ప్రభాతవార్త : జిల్లాలోని రైస్ మిల్లర్లు 2022 23 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన వడ్లకు సంబంధించిన బకాయిలను చెల్లించాల్సి ఉందని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు.బుధవారం ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు. మూడేళ్ల కిందట 36,814.800 మెట్రిక్ టన్నుల వడ్లను రైతుల నుంచి సేకరించి జిల్లాకు చెందిన 33 మంది మిల్లర్లకు అప్పగించడం జరిగిందన్నారు.ఇందులో ఒకమిల్లర్ మాత్రమే పూర్తిగా ధాన్యానికి సంబంధించిన పూర్తి డబ్బులు చెల్లించారని, మిగతా వారు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. ఆ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యం చాలా వరకు నాణ్యత బాగోలేదనే విమర్శలు రావడంతో ప్రభుత్వం కొంతకాలానికి వేలంపాట ద్వారా అమ్మేందుకు నిర్ణయించిందన్నారు. వేలంపాటలో హక్కులు దక్కించుకున్న వ్యక్తి కొంత ధాన్యం మాత్రమే తీసుకోవడంతో మిగిలిన ధాన్యముకు సంబంధించిన బకాయిలను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశాలు ఇవ్వగా చాలామంది మిల్లర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2236 చొప్పున వడ్ల డబ్బులు చెల్లించాలని ఆదేశించగా, మిల్లర్లు రూ.1830 మాత్రమే చెల్లిస్తామనడం సరికాదన్నారు. మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డిటి ప్రశాంత్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, తదితరులు పాల్గొన్నారు.

మిలర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధు మోహన్

ప్రమీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన మొబైల్ యాప్ ఆవిష్కరణ

నారాయణపేట, జులై 22 ప్రభాతవార్త : సమాజ సేవే ధ్యేయంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రమీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సహాయకులు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్ ను అధికారికంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రమీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.కోరం మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం అత్యున్నత మానవతా సేవ అని పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించేందుకు ప్రమీల ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఫౌండేషన్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు,ఫౌండేషన్ చేపడుతున్న సేవాకార్యక్రమాలవివరాలు, సభ్యత్వ నమోదు,స్వచ్ఛంద సేవా అవకాశాలు, ఇతర సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్‌ను రూపొందించి అధికారికంగా ఆవిష్కరించినట్లు ఆయన వివరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సహాయకులు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భోజనాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కోరం శివరాజ్ రెడ్డి, కోరం హర్షవర్ధన్ రెడ్డి, సత్యపాల్, భీమ్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,నరసింహ,రమేష్, కోరం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రోగులు,వారి సహాయకులు, ప్రజలు ప్రమీల ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

తరగతి గదిలో మార్పు తీసుకొస్తేనే శిక్షణకు సార్థకత

డీఈఓ డా.గోవింద్ రాజ్

నారాయణపేట,జులై 22 ప్రభాతవార్త : ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా తరగతిగదిలో అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డా.గోవింద్ రాజ్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మూడో స్పెల్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ఎఫ్ఎల్ ఎన్ కిట్ల వినియోగాన్ని ప్రతి తరగతిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డు బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులతో కార్యాచరణలు చేయించడం ద్వారా అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం నేర్చుకునేలా కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక రెమెడియల్ తరగతులు నిర్వహించాలని సూచించారు. అలాగే దీక్ష యాప్‌లో కోర్సును పూర్తి చేసి సర్టిఫికెట్ పొందాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, శిక్షణ ద్వారా పొందిన ఆధునిక బోధనా విధానాలను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించాలని అన్నారు. నిబద్ధత, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి నిజమైన శిల్పులని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో ఆచరణలో పెట్టినప్పుడే శిక్షణ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో జీవశాస్త్రానికి చెందిన 77 మంది, సాంఘిక శాస్త్రానికి చెందిన 38 మంది, తెలుగు సబ్జెక్టుకు చెందిన 65 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా, మొత్తం 180 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్.భాను ప్రకాష్, జీవశాస్త్ర డీఆర్‌పీలు సంతోష్ కుమార్, జాంగిర్, శ్రావణి, సాంఘిక శాస్త్ర డీఆర్‌పీలు అయ్యప్ప రెడ్డి, నగేష్, శంకర్, శ్రీనివాస్, తెలుగు డీఆర్‌పీలు శ్రీనివాస్ ఎల్., వీరేందర్ గౌడ్, జి. భాస్కర్, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈఓ డా.గోవింద్ రాజ్

కల్వర్టు నిర్మాణం పనులు ప్రారంభం

కోయిలకొండ జులై 22, ప్రభాతవార్త :కోయిలకొండ మండలం నల్లవల్లి గ్రామంలో కల్వర్టు పనులు ప్రారంభమయ్యాయి. కల్వర్టు పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పనులు నాణ్యతతో నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామానికి వెళ్లే రహదారి కల్వర్టు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డు మీదే నిలువ ఉండడంతో గ్రామస్తుల రాక రాకపోకలకు అంతరాయం ఏర్పడేది అన్నారు. కల్వర్టు పనులు తుది దశకు చేరు కోవడంతో గ్రామంలోకి రాకపోకలు సాపీగా సాగుతున్నాయన్నారు. మూడా నిధులనుంచి కల్వర్టు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెన్నకేశవులు, శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి, హెచ్. రాజు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శిక్షణ కార్యక్రమం లో సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

గద్వాల జూలై 22,ప్రభాతవార్త :విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందేందుకు వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పలు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.బుధవారం గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్టి డిగ్రీ కళాశాలలో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై విద్యార్థులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అదనపుకలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయంఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధికఆదాయాన్ని అందించే ఉపాధిమార్గమని తెలిపారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్, ఎల్‌డీఎం శ్రీనివాసరావు,డైరెక్టర్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

పచ్చటి చెట్లే భావితరాలకు భరోసా

వనమహోత్సవంలో ప్రజా నాయకులు

నవాబుపేట, జులై 22 ప్రభాతవార్త : పచ్చటి చెట్లే భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని రామ్ సింగ్ తండ

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరము

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ

నాగర్‌కర్నూల్,జులై22 ప్రభాతవార్త : గర్భవతులకు స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం,లింగ నిధరణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ తెలిపారు.బుధవారం నాడు నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్లను డిఎం హెచ్ ఓ డా.కే.కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ చేసిన స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ పరీక్షలు చేసిన గర్భవతుల రికార్డులను,ఫారం ఎఫ్‌లను పరిశీలించారు. స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులతో మాట్లాడి స్కానింగ్ పరీక్షలు ఎందుకు చేయించుకుంటున్నారని ప్రశ్నించారు. ఈడాక్టర్ పంపారని, ప్రస్తుతం ఎన్నో గర్భం, పిల్లల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 నిబంధనలు 1996 ప్రకారం గర్భంలో ఉన్న శిశువు యొక్క లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోకూడదని, పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి ప్రోత్సహించిన వారికి ప్రతి ఒక్కరూ శిక్షార్హులని తెలియజేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అబార్షన్ నిర్వహించిన వైద్యులకు 3 సంవత్సరాల జైలు శిక్ష రూ.10,000 నుండి రూ.50,000 వరకు జరిమానా విధిస్తారు. అవసరమైతే ఆ డాక్టర్లు ప్రాక్టీస్ చేయకుండా మెడికల్ కౌన్సిల్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ప్రతి ప్రైవేట్ ఆస్పత్రి నిర్వహకులు వారు అందించే సేవలు ధరల పట్టికను తప్పకుండా డిస్ప్లే చేయాలని ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. కె రవికుమార్, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేనయ్య, ఏపీవోలు బాలస్వామి, కొట్ర నిరంజన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల సాధనకు మహాధర్నా

పెద్దమందడి,జులై22 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ను బుధవారం పెద్దమందడి మండలంలోని బలిజపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి మంజులతో చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి శశివర్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను మానసిక ఆవేదనకు గురిచేస్తున్న సమస్యలు వెంటనే పరిష్కారంకావాల్సిన అవసరం ఉందన్నారు.అందుకోసం సంఘాల కతీతంగా ప్రతి ఉద్యోగి ఉపాధ్యాయుడు మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతతో ఉద్యమించినప్పుడే నాణ్యమైన డిమాండ్లు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆర్థిక సేవ సంబంధిత సమస్యలు పరిష్కారం కోసం చేపడుతున్న ఈ మహాధర్నకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం ప్రకటించి విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనములు ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలన్నారు. మండల విద్యాధికారి మంజుల తో మాట్లాడుతూ దృష్టికి తీసుకెళ్లడం కూడా అవసరమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సీరియల్ భాస్కర్, మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సంఘం ప్రాథమిక సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదాసి కురువలను ఎస్సీలో చేర్చాలని వినతి

చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త : మాదాసి,మా దారీ కురుమలను ఎస్సీలలో చేర్చాలని బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి మదాసికురువ, మదారి కురువలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను ఇప్పించాలని మీ తరపున ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేయాలని కోరినట్లు మాదాసి మాదారి కురుమ సంఘం నాయకులు తెలిపారు. మదాసి,మదారి కురువలకు బిసి. బి అని అధికారులు తప్పుడు ధృవపత్రాలు అందజేస్తున్నారని వారు తెలిపారు. మదాసి,మదారి కురువలను కురువ అని పిలవబడే వారికి ఎస్సీ సర్టిఫికెట్స్ మంజూర్ చేయాలని ఎమ్మెల్యేను కోరడము జరిగినదని మదాసి,మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మంగ శ్రీనివాస్ కురువ, గోవర్ధన్ మదాసి కురువ,శ్రావణ్ మదాసి కురువ,గోపాల్ మదాసి కురువ,వెంకటన్న మదాసి కురువ,రాఘవేంద్ర మదాసి కురువ,నర్సింహ మదాసి కురువ తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఈఎన్‌టి స్పెషలిస్ట్

వీపనగండ్ల జులై 22, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు సీనియర్ అసిస్టెంట్ సర్జన్ ఈఎన్‌టిస్పెషలిస్ట్ అయినా డాక్టర్ శ్రీనివాసులు బుధవారం నాడు పదవిబాధ్యతలు చేపట్టారు.ఈయన గతంలో కొల్లాపూర్ ఏరియా ఆరోగ్య కేంద్రంలో పనిచేశారు అంతకన్నా ముందు పిహెచ్‌సి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో దాదాపు నాలుగు సంవత్సరాలుగా వీపనగండ్లలోనే వైద్యసేవలు ప్రజలకు అందించారు.ఆయన గతంలో ప్రజలకు అందించిన సేవాభావంతో పనిచేయడంతో ఆయనపై ప్రజలు ఆరోగ్యం రీత్యా బాగా చూస్తాడు అనే నమ్మకం ప్రజలలో ఉండేది ఇక్కడనే ఉన్న 30పడకల సామాజిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఈఎన్టీ స్పెషలిస్టుగా రావడం సంతోషంగా ఉందని ఇక్కడి ప్రజలు వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ఆరోగ్య కేంద్రాలకు ఇలాంటి ఇఎన్టి స్పెషలిస్ట్ వైద్యులు అవసరం అని ప్రాథమికంగా జరిగే ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి ఎంతో అవసరమని ఇక్కడ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలి

మదనాపురం, జులై 22 ప్రభాతవార్త: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అక్రమ వసూళ్లను అరికట్టాలని సీపీఎం మదనాపురం మండల కమిటీ బుధవారం ఎంఈఓ నాగరాజు గౌడ్‌కు వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మండ్ల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని,ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులను కలువగా ఒకటో తరగతి విద్యార్థి రూ. 9000లు మిస్టర్ రాజేంద్ర వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. లేనిపక్షంలో ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మండల కార్యదర్శి ఎం.వెంకట రాములు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నారని విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని రవాణా శాఖ అధికారులు పరీక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ నాగరాజు గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఎల్‌నినో ప్రభావంపై మండల స్థాయి సమావేశం

ధరూర్ జులై 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల ప్రత్యేకఅధికారి శాలికబాను అధ్యక్షతన మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణంలో ఏర్పడిన మార్పులు, ప్రస్తుత పంటల పరిస్థితులు, పశువుల మేత కొరత, తాగునీటి సమస్యలు, ప్రజల ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే నేడు రేపు మండలంలోని గ్రామాలలో వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత అనుబంధ శాఖల అధికారులు పాల్గొనే ప్రత్యేక గ్రామ స్థాయి సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయంతో గ్రామ స్థాయిలో రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సమావేశంలో అధికారులు సూచించారు.ఈసమావేశంలో ఎంపీడీవో కృష్ణమోహన్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రిషికేష్ , ఎంఈఓ రవీంద్రబాబు, డాక్టర్ ఏపీయేషా, ఏవో శ్రీలత, ఏపీవో శివ జ్యోతి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్ రాజ్. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు ఆలస్యంగా పడటం వల్ల రైతులు నిరుత్సాహం

వరి నాట్లు వేసిన రైతులను ఉత్సాహపరిచిన డికె.స్నిగ్ధ రెడ్డి

ధరూర్ జూలై 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి పొలంలో వరి నాట్లు వేసి రైతులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా కూలీలతో కలిసి వరి నాట్లు వేసి వారితో మాట్లాడారు రాష్ట్రంలో రైతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్రం నుండి వచ్చే సహాయం ప్రతి ఒక్కరికి అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసారి వర్షాలు ఆలస్యంగా పడటం వల్ల రైతులు నిరుత్సాహంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కౌన్సిలర్ శాలన్న,ధరూర్ మండల అధ్యక్షుడు పీ తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ అయ్యా, సీనియర్ నాయకులు నర్సం దొడ్డి కృష్ణా రెడ్డి ,ద్యాగదొడ్డి సుధాకర్ రెడ్డి, ఉప్పెరు మోతిలాల్, శీను, సతీష్, చింతరేవుల అంజి, అల్లాపాడు రాజు, కొత్తపాలెం సురేష్, ముచ్చ నర్సింలు, నెట్టెంపాడు శంకర్ రెడ్డి, నరసింహులు, నాగర్ దొడ్డి బస్సు రెడ్డి, చిన్న తాయప్ప ,రంగస్వామి, సత్యన్నా, కౌన్సిలర్ నల్లారెడ్డి ,గార్లపాడు హనుమంత్ రెడ్డి ,తిప్పన్న తదితరులు ఉన్నారు.

వరి నాటు వేస్తున్న డీకే స్నిగ్ధ రెడ్డి

రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌పై కాంగ్రెస్ ఆగ్రహం...!

గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ నిరసనల వెల్లువ

దేశ ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

వనపర్తి, జులై 22, ప్రభాతవార్త : నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్‌పార్టీ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో బుధవారం నిర్వహించడం జరిగింది. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత,పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే..సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం నిర్బంధ ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇంటి ముందు ప్రతిపక్ష నేతలు ధర్నా చేస్తున్న సందర్భంలో అక్రమంగా అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబడ్డారు. దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల, పేద వర్గాల పక్షాన గళం విప్పుతోందని పేర్కొన్నారు. లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ధ్వజమెత్తారు.“కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలి. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. గాంధీ చౌక్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకులు తిరుపతయ్య, బ్రహ్మంచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణాధ్యక్షులు కదిరే రాములు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెద్దమందడి మండలాధ్యక్షుడు వెంకటస్వామి, గోపాలపేట మండలాధ్యక్షుడు నరహరి, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గాంధీ చౌక్ లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాహుల్ గాంధీ అరెస్ట్‌ను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ ధర్నా

నారాయణపేట, జులై 22 ప్రభాతవార్త : ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, అనంతరం ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ నారాయణపేట జిల్లాకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ ధర్నా చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థుల పక్షాన నిలిచిన రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ విజయ నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు హరీశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి కార్తీక్ రెడ్డి, నారాయణపేట మండల ఇన్‌చార్జ్ అప్రోచ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్, ఎన్ఎస్‌యూఐ సభ్యుడు అన్వర్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి సాగునీటిని విడుదల చేయాలి

ఆత్మకూర్ జూలై 22, ప్రభాతవార్త : ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పక్క రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి ఆల్మట్టి మరియు నారాయణపూర్ ప్రాజెక్టుల ద్వారా జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయించి తక్షణమే ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఆయకట్టురైతంగానికి సాగునీటి విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇప్పటికే దాదాపు 2 నెలలు పూర్తవుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని పక్క రాష్ట్రమైన కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమకాలువ,రామన్నాడు బ్యాలెన్సింగ్‌రిజర్వాయర్ ఆయకట్టు రైతులు వరినారులు పోసుకుని ఇప్పటికే నెల రోజులు దాటిపోయిన విషయాన్ని ఇప్పుడు అధికారులు అటు ప్రభుత్వ యంత్రాంగం గుర్తించాలని లేనిపక్షంలో రైతులు తీవ్ర నష్టాలను చెవి చూడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పక్క రాష్ట్రం కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న విషయాన్ని గమనించి రైతుల శ్రేయస్సు కోరి సాగునీటిని విడుదల చేయించేందుకు కృషి చేయాలని అందుకుగాను బిజెపి ఆధ్వర్యంలో తాము కూడా పూర్తి స్థాయిలో సహకరించి ఎందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాలను చెవి చూస్తున్నారని ఫలితంగా రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయాలు పక్కనబెట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులు తిరగబడే రోజు దగ్గర్లో ఉందన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తే మంచిదని ఆయన ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ఆత్మకూర్ పట్టణ బిజెపి కౌన్సిలర్లు భరత్, జిందే జ్యోతి శ్రీనివాసులు, గుంటుపల్లి ఉప సర్పంచ్ ఎల్లన్న, బిజెపి నాయకులు అశ్విని కుమార్ సురేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీకాంత్ రెడ్డి

ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా విశ్వశాంతి మహాయాగం

కల్వకుర్తి, జూలై 22 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రత్యేకగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగం.16రోజులపాటు యాగం నిర్వహించే విధంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం లక్ష్మీ గణపతిహోమం,అఘోర పాశుపత రుద్ర హోమాలు, అమృత మృత్యుంజయ హోమములు,చంద్రగ్రహణ హోమములు నిర్వహించారు.500మంది రుత్విక్కులు హోమంలో పాల్గొని విశ్వశాంతికి నడుం బిగించారు. శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో యాగం కొనసాగుతున్నది. హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం, భజనలు వివిధ భక్త బృందాల ఆధ్వర్యంలో యోగశాలలో నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళ అష్టలక్ష్మి,విశేషపూజలు జ్యోతిర్లింగార్చన ద్వాదశ జ్యోతిర్లింగార్చన అభిషేకాలు అర్చనలు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద పండితుల వేద ఘోష కల్వకుర్తి పట్టణం నలుమూలల మారు మ్రోగింది. ప్రస్తుతం రెండు రోజులుగా కల్వకుర్తి ప్రాంతంలో ముసురు వర్షం యాగఫల మేనని పలువురు మాట్లాడుతున్నారు. యాగంలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొని హోమాలు నిర్వహించారు. ఆగస్టు 3 వరకు హోమం కార్యక్రమాలు కొనసాగుతాయని స్వామీజీ తెలిపారు. యాగశాలలో చేస్తున్న పూజలు, వేదమంత్రాలు పట్టణవాసులకు తెలిసేవిధంగా ఏర్పాట్లు చేశారు.దాదాపు 2వేలమందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో యాగ నిర్వాహకులు జూలూరు రమేష్‌బాబు,బిచని బాలకృష్ణ,పోలసురేందర్,మదన మురళి,జంగయ్య గౌడు,ప్రకాష్,పెద్దయ్యగౌడు, కల్కుచర్ల గోపాల్, బాదం రాఘవేందర్‌తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాగాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

గద్వాల జూలై 22,ప్రభాతవార్త : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు యూబీఐ గద్వాల గాంధీ చౌక్ బ్రాంచ్ మేనేజర్ రాముడు అన్నారు. బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గాంధీ చౌక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో “షాప్ టూ షాప్“ కస్టమర్ సర్వీస్ ఎక్స్‌లెన్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు దుకాణాలకు, ఇండ్లకు వెళ్లి తమ బ్యాంకు అందిస్తున్న సేవల గురించి అధికారులు వివరించారు.ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వారికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందించడం, ఆర్థిక పరిష్కారాలను తెలియజేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈసందర్భంగా అన్ని కేడర్లకు చెందిన ఉద్యోగులు, క్లరికల్ సిబ్బంది,సబార్డినేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వ్యాపార సంస్థలు, గృహాలను ప్రత్యక్షంగా సందర్శించి, వినియోగదారులతో మమేకమై వారి అవసరాలను తెలుసుకొని తగిన బ్యాంకింగ్ ఉత్పత్తులను పరిచయం చేశారు. పొదుపు, కరెంట్ ఖాతాలు, వ్యక్తిగత రుణాలు,గృహరుణాలు,ఎంఎస్ఎంఈ రుణాలు,వ్యవసాయ రుణాలు,డిజిటల్‌బ్యాంకింగ్ సేవలు, బీమా, పెట్టుబడి పథకాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంక్షేమపథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే సురక్షితమైన,సులభమైన డిజిటల్‌బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్డీఎం శ్రీనివాసరావు,బ్యాంక్‌అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి సాధన,సిపిఎస్ రద్దుయే లక్ష్యం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

మహబూబ్‌నగర్, జులై 22, ప్రభాతవార్త : ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పిఆర్‌సి సాధన, సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణయే ప్రధాన డిమాండ్లుగా పిఆర్‌టి యు టి స్ ఉద్యమిస్తుందని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్‌లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ లో జరిగిన పిఆర్‌టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.వి. రావు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, అడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, టిఎన్‌జిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రా నాయక్‌లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనయే లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుందని అన్నారు. పిఆర్‌టియు చెప్పింది చేస్తుంది...చేసింది చెప్తుందని అన్నారు. అందుకు గత పిఆర్‌సిలో 30 శాతం ఫిట్

గడువులోపు ఎస్ఐఆర్ పూర్తి చేయాలి

● అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

ఎస్ఐఆర్ ప్రక్రియను అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్

చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ 100శాతం పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. బుధవారం మండలంలోని లాల్ కోట, పల్లమర్రి గ్రామాలలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించారు. 2026 ఎన్యూమరేషన్ పత్రాలను డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. డిజిటలైజేషన్ పనిని సమీక్షించి డేటా ప్రక్రియ యొక్క ఖచ్చితత్వాన్ని పరిశీలించారు. ఎస్ఐఆర్‌లో పనిచేస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. ఏఈఆర్ఓ, బిఎల్ఓ, సూపర్ వైజర్, బిఎల్ఓ తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటలేషన్ ప్రక్రియను ఖచ్చితంగా పారదర్శకంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో పీఎం శ్రీక్రింద నిర్మిస్తున్న మరుగుదొడ్లు నిర్మాణాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసిన వెంటనే మిగతా నిధులను విడుదల చేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ ఎల్లన్న, ఇతర అధికారులు ఉన్నారు.

భూత్పూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

తాటికొండలో 100వ ఆయిల్‌ఫామ్ ముచ్చట్లలో పాల్గొన్న కలెక్టర్ : భూత్పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన 100వ ఆయిల్ ఫామ్ ముచ్చట్లు అనే కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతులకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తిగా పరిపాలనా సహకార ముంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 1500ఎకరాల సాగు లక్ష్యంకాగా, ఇప్పటి వరకు 1080ఎకరాలలో ఇయిల్ పామ్ సాగుకు అనుమతులిచ్చామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ప్రీ యూనిక్ ఎండి ప్రసాద్, నెటాఫిమ్ డ్రిప్ అగ్రోనమిస్ట్ సుబ్బారావు, తాటికొండ గ్రామ పర్సంచి కల్పనాశ్రీధర్‌రెడ్డి, భూత్పూర్ ఎంపీడీఓ ఉమాదేశి, తహసిల్దార్ కిషన్‌నాయక్, మండల వ్యవసాయాధికారి మురళిధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నకిలీ డీఏపీ ఎరువుల ముఠా గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో నకిలీ ఎరువులు తయారు చేసి రైతులకు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠా పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని, రైతులు అధికారిక డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేసి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ అశోక్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, బిజినపల్లి ఎస్ఐ షంషుద్దీన్ పాల్గొన్నారు

నాణ్యత ప్రమాణాలు పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యాశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

వర్గాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. శాఖాపరమైన కార్యక్రమాల అమలులో జవాబుదారీతనంతో వ్యవహరించాలని, సకాలంలో పురోగతి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి జిల్లా విద్యాధికారి (డీఈఓ) విజయకుమారి, ఎం.ఈ.ఓలు మంజుల దేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) కోఆర్డినేటర్లు హాజరయ్యారు.

మండల వ్యాప్తంగా 91.22 శాతం ఎస్ఐఆర్ పూర్తి

● గడువులోగా వందశాతం పూర్తి చేస్తాం : తహసీల్దార్ సురేష్

నవాబుపేట, జులై 22 ప్రభాతవార్త : ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో నవాబుపేట మండలం మెరుగైన పురోగతిని నమోదు చేస్తోంది. తహసీల్దార్ సురేష్ నిరంతర పర్యవేక్షణ, రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు సమన్వయంతో చేపడుతున్న క్షేత్రస్థాయి చర్యల ఫలితంగా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 91.22శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయింది. మండల వ్యాప్తంగా మొత్తం 40 వేల 344 ఎన్యుమరేషన్ లు ఉండగా, 36802 పూర్తి చేశారు. పెండింగ్ లో ఉన్న 8.78 శాతం, 3542పెండింగ్ ఫైల్స్‌ని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన వనులు కొనసాగిస్తున్నారు. అయితే ఐదు గ్రామాలు 100 ఎన్యుమరేషన్ పత్రాలను ఆన్లైన్లో డిజిటలైజేషన్, పూర్తి చేశారు. అందులో, నవాబుపేట పుటోనిపల్లి కొండాపూర్ చౌదూర్, రుద్రారం గ్రామాల్లో బిఎల్వోలు గ్రామ అధికారుల సమన్వయంతో 100 సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మండల తహసిల్దార్ సురేష్ ఐదు గ్రామాల బిఎల్ఓ లను అధికారులను ప్రశంసించారు. మిగిలిన 8.78 శాతం ఆన్లైన్ డిజిటలైజేషన్ను త్వరలోనే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్పీ

కేంద్ర పాలిత ప్రాంతం నుండి మొత్తం 7 క్లస్టర్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సీఐ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్ఐ షేక్ శంశుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ సుధా రాణి వి. భాస్కరాచారి, బాలాజీ నాయక్, వేణుగోపాల్, మాణిక్ ప్రభు, వ్యాయామ ఉపాధ్యాయులు రాధ, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఖోఖో కోచ్‌లు, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా దామోదర్

చిన్న చింతకుంట, జులై 22 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా మద్దూరు గ్రామ సర్పంచ్ దామోదర్ యాదవ్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. బుధవారం ధమగ్నాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల సంఘం ఎన్నిక స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో జరిగింది. మండల అధ్యక్షులుగా దామోదర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కోట్ల ఆంజనేయులు (ఉండ్యాల గ్రామ సర్పంచ్), ప్రధాన కార్యదర్శిగా రంజిత్ కుమార్, (అమ్మపూర్ సర్పంచ్) కార్యదర్శిగా భీమన్నగౌడ్ (గూడూరు గ్రామ సర్పంచ్)ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగాఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామఅభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి, స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

మండల సర్పంచుల సంఘం అధ్యక్షులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అచ్చంపేట, జులై,22 ప్రభాతవార్త: రాముడి పేరుతో రాజకీయం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. ఏఐసీసీ, పిసిసి పిలుపుమేరకు బుధవారం పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వంపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసిన ఘటనపై కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకు అతి దారుణంగా అక్రమంగా అరెస్టు చేసిన. బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా విద్యార్థులకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, విద్యార్థుల భవి ష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శన మని మండిపడ్డారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం అమానుషం అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై నిర్బంధ చర్యలకు దిగడం అత్యంత దురదృష్టకర మని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు జరిగిన అన్యాయానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్య దేశమని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను విరమించి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, పాలశీతలికర చైర్మన్ నర్సయ్యయాదవ్, బుచ్చిరాములు, గోపాల్‌రెడ్డి, రామనాథం, మల్లేష్, మహబూబ్‌అలీ, వివిధమండలనాయకులు, సుశీల, లింగమ్మ పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

● డిసిసి అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్

● రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసన

మహబూబ్‌నగర్, జులై 22 ప్రభాతవార్త: ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అశోక్ టాకీస్ చౌరస్తా, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఎ. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల తరఫున పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగాఅరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అనితీవ్రంగా ఖండించారు. దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలపై ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీని లక్ష్యంగాచేసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతును అణచివేయాలని ఎంత ప్రయత్నించినా కాంగ్రెస్ పార్టీవెనక్కి తగ్గదని, రాజ్యాంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కులు, సామాన్య ప్రజల న్యాయం కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, నీట్ పేపర్‌లీక్ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసనలో తెలంగాణరాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ.పి.మిథున్ రెడ్డి, టీపీసీసీ అధికారప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, ముడా చైర్మన్‌లక్ష్మణ్ యాదవ్, మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ ఎం.నర్సింహారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు, డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్పొరేటర్లు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్, సెల్ చైర్మన్లు, అనుబంధ విభాగాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

అరెస్టులతో రాహుల్ గాంధీని అడ్డుకోలేరు

◆ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేపడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్ తదితరులు

చిన్నచింతకుంట, జులై 22 ప్రభాతవార్త: అరెస్టులతో విద్యార్థులను రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీని అడ్డుకోలేరని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లాల్ కోట చౌరస్తా లోని అంతర్రాష్ట్ర రహదారిపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి వ్యతిరేకంగా, ఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమంగా అరెస్టు, విచక్షణారహితంగా విద్యార్థులపై లాఠీ ఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడానికి నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ నీట్‌పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం అమానుషమని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రిఅమిత్ షా, ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు, నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, కిషన్, సురేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, దామోదర్ యాదవ్, శివకుమార్, శంసాన్, శ్రావణ్, జయరాజ్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను ప్రశ్నించడమే నేరమా!

● అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు

● రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికం

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి

ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 22 ప్రభాతవార్త: విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన రాహుల్ గాంధీని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహంవ్యక్తం చేశారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం అమానుషమని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ప్రధాని నరేంద్ర మోదీకూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించిన ఆయన, "అరెస్టులతో విద్యార్థులను, రాహుల్ గాంధీని అడ్డుకోలేరు. ప్రజల తరఫున కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, దేశ యువత భవిష్యత్తును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాయూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సునీంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంతరం విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

● చైర్‌పర్సన్ కొండ స్వేత సత్య యాదవ్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ స్వేత సత్య యాదవ్

నారాయణపేట, జులై 22 ప్రభాతవార్త: నారాయణపేట పట్టణంలోని శాసన్‌పల్లి రోడ్డులో చాలా కాలంగా నెలకొన్న తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన నూతన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ స్వేత సత్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా శాసన్‌పల్లి రోడ్డులోని నివాసితులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గి, మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అచ్చంపేట, జులై 22 ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్ అభి వృద్ధి పనులకు ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. బుధవారం అచ్చంపేట నియోజక వర్గం బల్మూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ యార్డులో సీసీ రోడ్డు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో రైతులు తమ వ్యవ సాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మార్కెట్ ప్రాంగణం మరింత భద్రంగా, పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత మల్లేష్, వైస్ చైర్మన్ రాసమల్ల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం

రేవల్లి, జులై 22, ప్రభాతవార్త; నీట్ పేపర్ లీక్ చేసి దేశ యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రేవల్లి పరిధిలో ఏదుల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ నీట్ పేపర్ లీకును ఉద్దేశించి నిన్న లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, మిగతా ఎంపీలు అందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి దగ్గర నిరసన చేస్తున్న వారిని అరెస్టు చేయడం జరిగింది. యువత కోసం పోరాడుతున్న వారినిఅరెస్టు చేసినందుకు ఆ అరెస్టును ఖండిస్తూ నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కొంకి వెంకటేష్, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెంకటేష్, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్‌రెడ్డి, చీరకపల్లి సర్పంచ్‌రవి, ఏదుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, గోపాలోపేట ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు జానకి రామ్‌యాదవ్, ఏదుల గ్రామ అధ్యక్షుడు రమేష్, ఉపసర్పంచ్లు శేషిరెడ్డి, పరశురాం, బందెల శ్రీను, రామచందర్, వార్డుమెంబర్ రాముడు, అశోక్, రాముడు, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్ రావు, అజయ్‌అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తి, జులై 22 ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ పాలమూరు చౌరస్తాలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పట్టణంలో నిరసన కార్యక్రమాలు రాస్తారోకో నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ, హక్కుల కోసం పోరాడుతున్న నాయకుల గొంతును అణిచివేయాలనే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క